# 23

# చిన్న ప్రవక్తలు: పెద్ద సందేశంతో ఉన్న చిన్న పుస్తకాలు

**చదువవలసిన అధ్యాయాలు:** హోషేయ 1-3; యోవేలు 1, 2; ఆమోసు 3, 4; ఓబద్యా 1; యోనా 1, 3; మీకా 4, 5; నహూము 1, 3; హబక్కూకు 1, 2; జెఫన్యా 1, 3; హగ్గయి 1, 2; జెకర్యా 7, 8; మలాకీ 1, 4.

### చిన్న ప్రవక్తలు

పాత నిబంధనలో చివరి 12 పుస్తకాలు "చిన్న ప్రవక్తలనబడ్డాయి." హెబ్రీ బైబిల్లో అవి ఒక పుస్తకంగా కలుపబడ్డాయి. "చిన్న" అని పిలవబడడంలో అప్రధానమైనవని కాదు. రూలు ప్రకారం "పెద్ద ప్రవక్తలు" అని పిలువబడేవాటికంటే చిన్నవి. వీటిలో కొన్ని ఏలికలను సూచిస్తాయి. వారు పరిపాలించేటప్పుడు ఉండిన ఆత్మసంబంధమైన పరిస్థితులను అవి రివ్యూ చేస్తాయి. వీటిలో కొన్ని రచనలు కాలాన్ని సూచించలేదు. అవి ఎప్పుడు వ్రాయబడ్డాయనే విషయంలో మౌఢ్యంగా ఉండనవసరం లేదు. ఏదియెలాగున్నా, కాలాన్ని సూచించిన రచనలన్నీ కాలక్రమంలో ఏర్పరచబడ్డాయి. ముందుగా కాలాన్ని సూచించిన రచనకును తరువాత కాలాన్ని సూచించిన రచనకును మధ్య - తక్కినవి ఉన్నాయంటే హాని లేదు.

### హోషేయ

"హోషేయ" అంటే "రక్షణ" లేక "విడుదల." ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలుతో హోషేయ 60 కంటె ఎక్కువ సంవత్సరాలు పని చేశాడు (7:5), యరోబాము ఏలుబడితో ఆరంభించి. ఇతడు యెషయాకు సమకాలికుడు (1:7), దక్షిణ దేశమైన యూదాతో యెషయా పనిచేశాడు. 1-3 అధ్యాయాలు ఈ గ్రంథానికి తాళపు చెవి. గోమెరు అను హోషేయ భార్య యొక్క అవిశ్వాస్యత, ఆ తరువాత హోషేయ ఆమెను అంగీకరించడం గూర్చి అవి తెలుపుతాయి. గోమెరు ఇశ్రాయేలుకు మాదిరిగాను; హోషేయ దేవునికి మాదిరిగాను ఉన్నారు. వారు తనను విడిచినప్పుడు సహితం దేవుడు తన ప్రజలను ప్రేమిస్తున్నాడు, వారు తిరిగి రావాలని ఆయన కోరుకుంటున్నాడు అనేది అందలి సందేశం. హోషేయ 11:1 మత్తయి 2:15లో కోట్ చేయబడింది.

**యోవేలు**

"యోవేలు" అంటే "యెహోవాయే దేవుడు" అని అర్థం. యోవేలు దక్షిణ రాజ్యంతో పని చేశాడు. అతడు మిడుతల తెగులును చిత్రించాడు (ఒకవేళ అది అక్షరార్థంగానే వచ్చిందేమో; ఆమోసు 4:9 చూడు). మిడతలు దేవుని తీర్పుకు గురుతైయున్నాయి. ప్రకటన గ్రంథంలో (9:1-11) మిడతలు చిత్రించబడ్డాయి. యోవేలు 2:28-32 పేతురుచే అపొస్తలుల కార్యములు 2:16-21 కోట్ చేయబడింది.

**ఆమోసు**

"ఆమోసు" అంటే "భారము మోయువాడు" అని అర్థం. వృత్తి రీత్యా అతడు ప్రవక్త కాదు, ప్రవక్త యొక్క కుమారుడు (శిష్యుడు) కాదు, కాని వ్యవసాయకుడు (1:1; 7:14). యూదా రాజైన ఉజ్జియా దినాల్లో, (ఇశ్రాయేలు రాజైన రెండవ) యరోబాము కాలమందు దక్షిణ (యూదా) రాజ్యంలోని తన యింటనుండి (1:1) దేవుడు ఆమోసును పిలిచి ప్రవచించడానికి ఉత్తర (ఇశ్రాయేలు) దేశానికి పొమ్మని తెలిపాడు (7:15). అతడు వెళ్లినట్టున్నాడు (7:10, 13). ఇశ్రాయేలుకు వ్యతిరేకంగా దేవుని తీర్పు సందేశాన్ని పలికి, తరువాత అతడు యింటికి తిరిగి వస్తాడు.

**ఓబద్యా**

"ఓబద్యా" అంటే "యెహోవా సేవకుడు" అని అర్థం. పాత నిబంధనలో యిది అతి చిన్న రచన. ఓబద్యా సందేశం ప్రాథమికంగా ఎదోమీయులకు, ఏశావు సంతతివారికి వ్యతిరేకమయ్యింది (ఆదికాండము 25:30; 36:1). వారి చరిత్ర అంతటిలో, ఇశ్రాయేలీయులు, ఎదోమీయులు ఒకరికొకరు వ్యతిరేకంగా (విరోధంగా) ఉన్నవారే. యెరూషలేము నాశనం చేయబడే సమయంలో ఎదోమీయుల చర్యయే కడసారి దెబ్బ (10-14 వచనాలు).

**యోనా**

"యోనా" అంటే "పావురము" అని అర్థం. యరోబాము దినములలో ఉత్తర రాజ్యమందు యోనా నివసించి పని చేశాడు (2 రాజులు 14:25). ఆ ప్రాంతంలో ఏలీయా, ఎలీషాల పనిని అతడు వెంటాడాడు. అష్షూరుకు రాజధాని నగరమైన నీనెవెకు ప్రకటించుమని దేవుడు అతనికి తెలిపాడు. ఆ అష్షూరు కొద్ది సంవత్సరాల తరువాత ఉత్తర దేశాన్ని నాశనం చేసింది. చేప గర్భంలోని యోనా అనుభవం క్రీస్తు పునరుత్థానానికి సాదృశ్యంగా ఉంది (మత్తయి 12:39, 40).

**మీకా**

"మీకా" అంటే "యెహోవావంటివాడు ఎవడు?" అని అర్థం. మీకా దక్షిణ (యూదా) రాజ్యంలోనివాడై, యోతాము, ఆహాజు, హిజ్కియా ఏలుబడి కాలంలో ప్రవచించాడు (1:1). ఇతడు యెషయాకు సమకాలికుడు. ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలులోను, దక్షిణ

రాజ్యమైన యూదాలోను (1:5) తన సందేశాన్ని అందించిన చిన్న ప్రవక్తలలో యితడు ఒక్కడే. చెరనుండి తిరిగి రావడాన్ని అతడు ఎదురు చూచాడు (2:12, 13). యేసువారి మరణం (5:2) సంఘ స్థాపనను అతడు ప్రవచించాడు (4:1-4).

**నహూము**

"నహూము" అంటే "ఆదరణ" లేక "ఆదరించువాడు." నహూము సందేశం యూదులకు ఆదరణ కలిగించేదైయుంది. ఎందుకంటె, వారి కఠోరమైన శత్రువులలో ఒకరైన అష్షూరు నాశనాన్ని అతడు ప్రకటించాడు. అష్షూరు రాజధాని నగరైన నీనెవె మారుమనస్సు పొందిన రమారమి 100 సంవత్సరాల తరువాత నహూము పని చేశాడు. నహూము కాలానికి వారిపట్ల దేవుని ఓర్పు నశించిపోయింది.

**హబక్కూకు**

"హబక్కూకు" అంటే, "ఆనుకొని లేక కౌగలించుకొనువాడు" అని అర్థం కావచ్చు. హబక్కూకు అంశం కల్దీయ (బబులోను సామ్రాజ్యం) నాశనం ప్రత్యేకమయ్యిందేమీ కాదు గాని అతని అప్రోచ్ (సంధింపు) విశేషమయ్యింది. దుష్టత్వము శ్రమ సమస్యలపై మొదటి రెండు అధ్యాయాలు దేవునికి హబక్కూకు మధ్య జరిగిన సంభాషణ. సమస్యను పరిష్కరించే ప్రార్థనాగీతము 3వ అధ్యాయం. దేవునికి ఏర్పాటును, సంకల్పమును ఉంది. మనం ఆయనయందు నమ్మికయుంచి విశ్వసించాలనేది సందేశం. హబక్కూకు 2:4; రోమా 1:17, గలతీయులకు 3:11, హెబ్రీయులకు 10:38లో కోట్ చేయబడింది.

**జెఫన్యా**

"జెఫన్యా" అంటే "యెహోవా కాపాడినాడు లేక దాచాడు" అని అర్థం. యోషీయా కాలంలో జెఫన్యా పని చేశాడు (1:1). ఇతడు యిర్మీయాకు సమకాలికుడు. యూదా పతనాన్ని మాత్రమే గాక, చుట్టునున్న దేశముల పతనాన్ని కూడ అతడు వర్ణించాడు. పాత నిబంధన ప్రవచనాలలో అనేకం ఒక రచనలో చేర్చాడు.

**హగ్గయి**

"హగ్గయి" "యెహోవా పండుగ" అని అర్థమిచ్చు హెబ్రీ మాటకు సంక్షిప్త పదం. చెరనుండి తిరిగి వచ్చిన తరువాత జెరుబ్బాబెలు యెహోషువల నాయకత్వంలో దేవాలయ నిర్మాణాన్ని పురికొల్పినవాడు హగ్గయి.

**జెకర్యా**

"జెకర్యా" అంటే, "యెహోవాచే జ్ఞాపకం చేసికొనబడినవాడు." దేవాలయాన్ని తిరిగి కట్టడాన్ని ప్రోత్సహించడంలో హగ్గయితో కలిసి పని చేశాడు. హగ్గయి ప్రధానంగా ప్రస్తుతాన్ని, వెనువెంట భవిష్యత్తును డీల్ చేశాడు. రేపటి మేలైన వాగ్దానాలను ప్రోత్సహించుతు జెకర్యా పని చేశాడు. అతని రచనలో చాలా మెస్సీయాను గూర్చిన

ప్రవచనాలున్నాయి. అందులో విజయోత్సవపు ప్రవేశం (9:9, 10), అప్పగింపబడడం లాంటివి ఉన్నాయి (11:12, 13). కీర్తనల గ్రంథం తప్పనిచ్చి ఏ యితర పాత నిబంధన రచనకంటెను ఈ రచనలో ఎక్కువ నిర్దిష్టమైన రెఫరెన్సులు సిలువ మరణాన్ని గూర్చి ఉన్నాయి (12:10–12; 13:6, 7లను గమనించు).

**మలాకీ**

"మలాకీ" "యెహోవా వర్తమానికుడు" అని అర్థమిచ్చే హెబ్రీ మాటకు యిది సంక్షిప్త పదం. మలాకీ నెహెమ్యాతో జతపనివాడైయుండవచ్చు; ఆరాధనలో పట్టింపులేనితనం, వివాహంలో పట్టింపులేనితనం, మొదలైన ఒకే విధమైన సమస్యలను వారిద్దరు డీల్ చేశారు. రాబోవు ఏలీయాను గూర్చిన ప్రవచనం (4:5, 6), లేక బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చిన ప్రవచనం (మత్తయి 11:7–14 చూడు) పాత నిబంధన యొక్క చివరి పుస్తకాన్ని క్రొత్త నిబంధన మొదటి పుస్తకంతో బంధిస్తుంది.

**గొప్ప సందేశం**

దేవుడు దేవుడే! ఆయనను మనం సీరియస్‌గా తీసికోవాలి. "దేవుడు వెక్కిరింపబడడు" (గలతీయులకు 6:7).

## దేవుని పిల్లలు విసుగు చెందినప్పుడు (మలాకీ)

పాడైన పిల్లవాడు తన ఆట వస్తువులను పారవేసి పెదవులు విరిచి "నేను విసిగిపోయాను" అని అంటాడు. విజయవంతమైన మనిషి తన ఆస్తి విస్తరణ మధ్యలో "నాకు బోరుకొడుతుందని" అంటాడు. కృతజ్ఞతలేని దేవుని పిల్లవాడు ఆత్మసంబంధమైన తన దీవెనలన్నిటిని అలక్ష్యం చేసి "నేను విసిగిపోయాను, విసిగిపోయాను, విసిగిపోయాను" అని అంటాడు.

యూదులు బబులోను చెరనుండి వచ్చిన తరువాత, వారు చాల విరామం లేకుండ ఉండిపోయారు వారు దాటవలసిన ఆటంకాలు ఉన్నాయి విసిగిపోడానికి. క్రమంగా ఆ ఆటంకాలన్నీ తొలిగించబడ్డాయి. దేవాలయం తిరిగి కట్టబడింది; దేవాలయపు ఆరాధన పునరుద్ధరింపబడింది; యెరూషలేము ప్రాకారాలు తిరిగి కట్టబడ్డాయి; ఇశ్రాయేలు తిరిగి దేశంగా స్థాపించబడింది. జీవితం తిరిగి మామూలైపోయింది. యెహోవా తమకు చేసిన వాటన్నిటినిబట్టి ఆనందించవలసియుండినప్పుడు, వారు విసుగుచెందిపోయారు.

I. ఆరాధనతో విసిగిపోయారు (1:6–14).
   A. వారం వెంట వారం తరువాత అదే: శ్రేష్ఠమైన గొఱ్ఱెపిల్లల, శ్రేష్ఠమైన దూడను లేక శ్రేష్ఠమైన మేక పిల్లను తీసికొనడం (లేవీయకాండము 22:20–24; ద్వితీయోపదేశ కాండము 15:21). బలి యర్పించునట్టు దాన్ని యాజకుని యొద్దకు కొని రావడం. "ఎంతగా అలసిపోవడం!

ఎంతటి భారం!" (13 వ; NASB; NIV). తత్ ఫలితంగా, వారి ఆరాధన హృదయ పూర్వకం కాని నటన అయ్యింది (7, 8 వచనాలు).

B. ప్రవక్త యొక్క స్పందన:
   1. "సమస్య ఆరాధన ఏర్పాటుల్లోది కాదు. సమస్య నీతోనే ఉంది. దేవుని నీవు ఎలా దృష్టి ఉంచుతావో అక్కడ సమస్య ఉంది" (6 వ.).
   2. మన అతి శ్రేష్ఠమైనదాన్ని మనం దేవునికి యివ్వలేకుంటే, సంఘ కూడిక ద్వారాలు మూసివేయడం శ్రేష్ఠం (10 వ.)!
   3. మనం ఏమి ఇవ్వలేమో దేవుడు దాన్ని ఎన్నడూ ఎదురు చూడడు, కాని మనకున్న దానిలో శ్రేష్ఠమైనదాన్ని ఆయన ఎదురు చూస్తాడు. దానికంటె తక్కువను ఆయన అంగీకరింపడు (14 వ.; 2:13; 3:3, 4లతో పోల్చి చూడు).

C. మనకు పాఠం: ఆరాధనతో మనం విసిగిపోతే, మనలను మనమే చూచుకొందాం, "దేవునితో నాకున్న సంబంధం ఎలాటిది? ఆరాధనకు నేను ఎందుకు వచ్చాను? దేవునికి నా కార్యకలాపాల్లో తగిన స్థానముందా? ఎల్లవేళలా నా శ్రేష్ఠమైనదాన్ని దేవునికి యిస్తున్నానా?" (యోహాను 4:23, 24 గమనించు.)

II. వివాహంతో విసిగిపోయావా (2:10–16).

A. ఆలోచనలో అనుకోకుండ జరిగిన బ్రేకా? లేదు. వారి ఆరాధనలో తప్పిపోవడం, దేవుడు ఎవరో గ్రహించడంలో తప్పిపోవడమే. దేవుడు నిబంధన దేవుడైయున్నాడు (4, 5, 8, 10 వచనాలు; 3:1). ఆయన వాగ్దానాలు చేసి నెరవేర్చువాడైయున్నాడు. తన ప్రజలు నిబంధన సంబంధులై మాట నిలబెట్టుకునేవారైయుండాలి. ఈ ప్రజలు తమ వాగ్దానాలను నిలుపుకోనివారైయున్నారు. రుజువు: వివాహ నిబంధనను వారు నిలబెట్టుకొనలేదు.
   1. రెండు విషయాలు ప్రస్తావించబడ్డాయి: అన్య స్త్రీలతో వారు చేసికొన్న మిశ్రమ వివాహాలు (11 వ.; ఎజ్రా 9:1నుండి కూడ చూడు). వారు యౌవనులైయుండగా చేసికొన్న భార్యలను విడనాడడం (14–16 వచనాలు).
   2. ఈ సమస్యలు కలిసిపోవచ్చు: వారు యూదా భార్యల విషయంలో విసిగిపోయి, అన్య స్త్రీలవైపు వారి పురుషులు తిరిగారు.

B. వారి ఆలోచనా విధానాన్ని మనం ఊహించవచ్చు: "ఈ వివాహంతో నేను విసిగిపోయాను. దానిలో ఉన్న సమస్తమైన ఉల్లాసం దానిలోనుండి తొలిగిపోయింది. నాకు సంతోషము లేదు. నేను సంతోషంగా ఉండాలని దేవుడు తప్పక కోరతాడు!" ప్రవక్త యొక్క రియాక్షన్:

1. “దేవుడు నిన్నును నీ భార్యను నిర్మించాడు; నీవు ఆమెను గౌరవించాలి. [10 వ.]! దానికి బదులు నీవు ఆమెపట్ల *అన్యాయంగా* నడుచుకున్నావు” (14 వ.).
2. “దేవునితో చేయబడిన నిబంధన తరువాత అతి ముఖ్యమైన రెండవ *నిబంధనను* నీవు అతిక్రమించుచున్నావు” (14 వ.).
3. నీకు ఎక్కడ దురదగా ఉంటే అక్కడ గోకడం వివాహం యొక్క ఉద్దేశం కాదు. దైవికమైన సంతతిని పుట్టించడం (15 వ.), అంటే, దేవుని ప్రేమించి లోబడియుండే పిల్లలను కనడం.
4. *విడనాడడాన్ని* దేవుడు ద్వేషిస్తాడు (16 వ.).

C. ఈ సందేశం నేడెంతో అవసరమైనది (మత్తయి 19:3–9).

III. ఇచ్చుటతో విసిగిపోయారు (3:7–12).

A. ఇది యాంటి క్లైమాక్స్‌లా కన్పిస్తుంది. కాని దేవునితోను, యితరులతోను మన బాంధవ్యం వ్యసనకరంగా మారిపోతుందని చెప్పే ఒక విధానం మన యిచ్చుటవైపు చూచుకొనడమే. మారుమనస్సు పొందండని దేవుడు తన పిల్లలతో అంటుంటే “మేము మారుమనస్సు పొందవలసిందేమీ” లేదని వారంటున్నారు. “మీరు ఏ విషయంలో మారుమనస్సు పొందాలో ఒక తేటైన ఉదాహరణ నివ్వనీయండి – మీరు నా యొద్ద *దొంగిలిస్తున్నారు!*” (3:7, 8).

1. దశమ భాగాలు (పదోవంతు) (లేవీయకాండము 27:30–33; సంఖ్యాకాండము 18:21–32; ద్వితీయోపదేశకాండము 12:17, 18; 14:28, 29).
2. అర్పణలు, సంవత్సరపు కానుకలు, దశమ భాగాలతోపాటు (ద్వితీయోపదేశ కాండము 12:6, 11, 17).

B. మరల ప్రజల రీజనింగ్‌ను మనం ఊహించవచ్చు: “డబ్బు, డబ్బు, డబ్బు అని వినడంతో నేను *విసిగిపోతున్నా!* ఆర్థికం బాగులేదని వారికి తెలియదా (11, 14 వచనాలు)? నా యింటిని, నా రథాలను, నా బానిసలను – ఆయా వస్తు సంపాదనను నేను యిస్తూ ఉంటే మెయిన్‌టెయిన్ చేసేది ఎలా?” ప్రవక్త జవాబు:

1. ఇవ్వడంలో తప్పిపోవడం, ఒకని ఆశీర్వాదములకు మూలాన్ని గ్రహించకపోవడమే – మరియు సమస్తానికి సొంతగాడు దేవుడని గుర్తించకపోవడమే (8 వ.).
2. ఒకడు యివ్వవసినంత యివ్వకపోవడం బ్యాంకును దోచుకునేదానికంటె హీనమైన నేరం; అది దేవునియొద్ద దొంగిలించడమే (8 వ.).
3. మనకు ఆర్థిక సమస్యలుండడానికి కారణం దేవునియందు

నమ్మికయుంచవలసినంతగా నమ్మకపోవడం తగినట్టుగా యివ్వకపోవడం కావచ్చు (9–12 వచనాలు; 2 దినవృత్తాంతములు 31:10ని గమనించు).

C. దశమ భాగాన్ని క్రొత్త నిబంధనలో దేవుడు మనపై బంధించాడు, కాని ధారాళంగా సంతోషంగా యిమ్మని ఆయన మనకు ఆజ్ఞాపించాడు (2 కొరింథీయులకు 9:6, 7; 1 కొరింథీయులకు 16:2). అలా మనం చేసినట్టయితే, దీవిస్తానని ఆయన మనకు వాగ్దానం చేశాడు (లూకా 6:38; 2 కొరింథీయులకు 9:10).

ముగింపు

"నాకు బోరుగా ఉంది" అని అంటే, మా అవ్వ జవాబు నాకు జ్ఞాపకం వస్తుంది. "నీవు ఏమి చేసావో తగినంత పొందుతావు" అని ఆమె అనేది. దేవుని సేవించడం నిష్ప్రయోజనం అనుకొనేవారితో మలాకీ దాదాపు ఆలాగే అంటాడు. "అప్పుడు, యెహోవాయందు భయభక్తులుగలవారు ఒకరితో ఒకరు మాటలాడుకొనుచుండగా యెహోవా చెవియొగ్గి ఆలకించెను. మరియు యెహోవాయందు భయభక్తులు కలిగి ఆయన నామము స్మరించుచు ఉండువారికి జ్ఞాపకార్థముగా ఒక గ్రంథము ఆయన సముఖమునందు వ్రాయబడెను. నేను నియమింపబోవు దినము రాగా వారు నావారై నా స్వకీయసంపాద్యమైయుందురు; తండ్రి తన్ను సేవించు కుమారుని కనికరించునట్టు నేను వారిని కనికరింతునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. అప్పుడు నీతిగలవారెవరో దుర్మార్గులెవరో దేవుని సేవించువారెవరో ఆయనను సేవించనివారెవరో మీరు తిరిగి కనుగొందురు" (3:16–18).